




శాంతిభద్రతలపై ఎస్‌పి సమీక్ష



నెల్లూరు: జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణానికి పోలీసు విభాగ వ్యవస్థ పటిష్టంగా విధులు నిర్వహించాలని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్‌సిఒఆర్‌డి సమన్వయ సమావేశం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఎస్‌పి పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలు, నిషేధిత మత్తు పదార్థాల క్రయ, విక్రయ కేంద్రాలను గుర్తించి వాటిపై పోలీసులు, సెబ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో గంజాయి పంటల అక్రమ సాగుపై వ్యవసాయ, అటవీశాఖ అధికారుల పర్యవేక్షణలో తనిఖీలు చేపట్టాలన్నారు. అడిషనల్ ఎస్‌పి , డిఎంఅండ్‌హెచ్‌ఒ, ఎసిసి వెల్ఫేర్ అధికారి, విద్యాశాఖ అధికారి, టెర్రిటోరియల్ ఫారెస్టు అధికారి, కందుకూరు సబ్ కలెక్టర్, జెడి అగ్రికల్చర్, జాయింట్ కమిషనర్ కమర్షియల్ ట్యాక్స్ అధికారి, ఇండియన్ కోస్టుగార్డు కమాండ్ అధికారి, ఆర్‌డిఓ, క్రిష్ణపట్నం పోర్టు సిఐఎ పాల్గొన్నారు.

బ్రో ఐ డోంట్ కేర్..!

సందెట్లో సడేమియా - తూతూ మంత్రంగా అధికారుల దాడులు

సైదాపురం మైనింగ్ మాఫియా గుట్టు రట్టు కావడంతో ఎక్కడ దొంగలు అక్కడే గప్‌చుప్ అయ్యారు. వారం రోజుల నుంచి తెల్లరాయి తరలింపు దాదాపుగా ఆగిపోయింది. ఇప్పుడు సందెట్లో సడేమియా అన్నట్లు అడపాదడపా రాయి తరలి స్తున్నారు. సరుకు విషయం పట్టించు కోకుండా లారీలకు పర్మిట్స్ ఉన్నాయా లేదా అన్న విషయం పైనే అధికారులు దృష్టిపెడుతున్నారు. విజిలెన్స్, ఆర్‌టిఒ అధికారులు దాడులు చేస్తుండగా, రెవెన్యూ అధి కారులు చోద్యం చూస్తున్నారు. లారీలు, హిటాచీలు, టిప్పర్లు, ఇతర ప్రాంతాలకు తరలి పోయాయి. ఉన్నతాధికారులు దృష్టిపెట్టడంతో కాస్త మాఫియా తాకిడి తగ్గిందనే చెప్పారు. కొందరు " బ్రో ఐ డోంట్ కేర్ " అంటూ వెళ్లిపోతున్నారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : సైదాపురం మండలంలో సాగుతోన్న మైనింగ్ మాఫియా అగడాలు కాస్త తగ్గినా కొందరు మాత్రం లెక్క పక్కా లేకుండా యథేచ్ఛగా తెల్లరాయి తరలి స్తున్నారు. ఐదు నెలలుగా భారీగా తరలిపోతున్న తెల్లరాయి ఇప్పుడు కాస్త తగ్గుముఖం పట్టింది. లీజు అనుమతులు లేకపోయినా ప్రభుత్వానికి పైసా ఆదాయం లేకపోయినా రెవెన్యూ, పోలీసు, అటవీ, మైనింగ్ అధికారుల అండదండలతో సైదాపురం నుంచి చెన్నయ్‌కు అక్కడ నుంచి చైనాకు తరలిపోతున్న విషయం తెలిసిందే. వారం రోజుల క్రితం మీడియా ఈ విషయం పై ప్రత్యేక దృష్టిపెట్టడం, టిడిపి ఆందోళన నిర్వహించడంతో ఎక్కడికక్కడే రాయి తరలింపు నిలిచిపోయింది. సైదాపురంలో 500 హిటాచీలు, టిప్పర్లు, లారీలు, జెసిబిలతో మండలం మొత్తం నిండిపోయింది. ఇప్పుడు అక్కడ నుంచి తరలించారు. సుమారు 50 యార్డ్‌లు, 10 ఫ్యాక్టరీలున్నప్పటికీ అన్నింటింటికి అనుమతులు లేవు. 26 మైనింగ్ లీజులుండగా అవి సమయం ముగిశాయి. అయినప్పటికీ పనులు సాగుతున్నాయి. అక్రమంగా రెవెన్యూ, అటవీ భూముల్లో రాయి తవ్వకాల యార్డ్‌ల్లో భద్ర పరుస్తున్నా ఒక్క అధికారి పట్టించుకోవడం లేదు. సుమారు రూ.500 కోట్లు విలువైన తెల్లరాయి నిల్వలున్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధి కారుల



సైదాపురంలో ఎవరినీ లెక్క చేయకుండా మళ్లీ అక్రమంగా రాయి తరలిస్తున్న దృశ్యం

ఆదేశాలతో జిల్లా అధికారులు దాడులు చేయడంతో అక్కడ నుంచి భారీ వాహనాలు నెల్లూరు, ఒంగోలు, గూడూరు ప్రాంతాలకు తరలించారు.

"బ్రో ఐ డోంట్ కేర్"..!

సైదాపురం మాఫియా ఆగడాలు దాదాపుగా తగ్గాయని భావిస్తున్న వేళ కొందరు వ్యక్తులు మాత్రం ఎలాంటి భయం లేకుండా రాయి తరలిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆర్‌టిఒ అధికారులు దాడులు చేస్తున్నారు. ఓ సినిమాలో ఆలీ సరుకు ఇసుక తరలిస్తుంటారు. అర్‌టిఒ అధికారులు ఇసుక చూస్తారు. వాహనాలు దొంగతనం పట్టించుకోరు. ఆర్‌టిఒ అధికారులు లారీలకు పర్మిట్‌లను పరిశీలిస్తున్నారు. లారీలో అక్రమంగా తరలిపోతున్న సరుకు విషయం పట్టించుకోవడం లేదు. అది మా పని కాదంటూ సరిపెట్టుకుంటున్నారు. గతంలో ప్రతి రోజూ 100 నుంచి 150 లారీలు చెన్నయ్‌కు వెళుతుండగా ప్రస్తుతం 10 నుంచి 20 లారీలు వెళుతున్నాయి. ఆదివారం రాత్రి విజిలెన్స్ అధికారులు అధిక లోడ్ పేరుతో ఒక లారీని సీజ్ చేశారు. శనివారం దొంగ పర్మిట్ పేరుతో ఉన్న 4 లారీలను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. లారీలను సీజ్ చేస్తున్నారు తప్ప, అందులోని సరుకు విషయం పట్టించుకోవడం లేదు. 50 యార్డ్‌ల్లో కోట్ల రూపాయల విలువైన తెల్లరాయి నిల్వలున్నాయి. వీటిని అధికారులు వదిలేస్తున్నారు. రాయి ఎవరిది, ఎక్కడ నుంచి తెచ్చారో తేలితే మొత్తం అందరిపైనా కేసులు నమోదు చేయొచ్చు. ఆ పని చేయకుండా తూతూ మంత్రంగా పర్మిట్‌లు లేవని, అధిక లోడ్ అని కొందరు అధికారులు నటన చేస్తున్నారు. పోలీసు,రెవెన్యూ అధికారులు చీమ కుట్టినట్లు కూడా లేరు. ఇంతా సాగుతోన్న కొందరు వ్యక్తులు ఎవరినీ లెక్కచేయకుండా యథేచ్ఛగా అక్రమ రవాణా సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా మైని ంగ్ అధికారులు నోరు మెదపడం లేదు. పోలీసు, రెవెన్యూ అధికారులు తమకు ఏం సంబంధం లేనట్లు వ్యహరిస్తున్నారు.



వినికిడి పరికరం అందజేస్తున్న కలెక్టర్

వినికిడి పరికరం అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు

వినికిడి లోపంతో ఉన్న బాలిక కు వినికిడి పరికరం కావాలని జగనన్నకు చెబుదాం లో వినతి పత్రం ఇవ్వడం తో వెంటనే కలెక్టర్ ఎం హరి నారాయణన్ స్పందించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంగం ఎస్సీ కాలనీకి చెందిన దివ్యాంగురాలు బండి పూజిత బుచ్చిరెడ్డిపాలెం లోని ప్రగతి చారిటీస్ లో రెండో తరగతి చదువుతుందని, వినికిడి లోపంతో ఇబ్బంది పడుతుందని, వినికిడి పరికరం అందించాలని ఆమె తల్లి నాగలక్ష్మి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

మైనింగ్ అక్రమాలపై ప్రభుత్వం సీరియస్..!

మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు - వారంలో నివేదిక ఇవ్వాలని ఆదేశం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సైదాపురం మైనింగ్ మాఫియాపై ప్రభుత్వం ఎట్టకేలకు స్పందించింది. వారం రోజుల నుంచి జిల్లాలో సైదాపురం దుమారం సాగు తోంది. ఈ విషయంపై మైనింగ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం వెలగపూడి సచివాలయంలో మైనింగ్ అధి కారులతో సమీక్ష నిర్వహించారు. మీడియా కథనాలతో ప్రతిపక్షపార్టీలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించింది. వైసిపి నేతల ప్రమేయం ఉందని ఆరోపణలు వచ్చాయి. వారం రోజుల నుంచి మైనింగ్ మాఫియా నిలిచిన అడపా, దడపా తరలిస్తున్నాయి. విషయంలో ప్రభుత్వం పెద్దలు స్పందించారు. జిల్లాలో క్వార్ట్జ్ మైనింగ్ పై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఇప్పటికే తనిఖీ లకు మూడు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశా మని ప్రకటించారు. వారం రోజుల్లో ఈ టీంలు నివేదికను సమర్పిస్తాయని, వాటి ఆధారంగా



సైదాపురం మైనింగ్ అక్రమాలపై అధికారులతో చేస్తున్న మంత్రి 'పెద్దిరెడ్డి'

చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పినట్లు తెలిసింది. కలువ గట్టపై ఉన్న గ్రావెల్, కొండ ప్రాంతాల్లోని గ్రావెల్ నిల్వలను అనధికారికంగా తరలిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ అక్రమ మైనింగ్ ఫిర్యాదులు వస్తున్న ప్రాంతాల్లో తనిఖీ లను ముమ్మరం చేయాలని ఆదేశించారు. విజిలెన్స్ బందాలతో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలతో ఏం జరుగుతుందో చూడాలి.

బలవంతపు భూ సేకరణ నిలుపుదల చేయాలి

కలెక్టరేట్ ఎదుట రామాయపట్నం పోర్టు బాధితుల ధర్నా

ప్రజాశక్తి -నెల్లూరు : రామాయపట్నం పోర్టు అనుబంధ పరిశ్రమల కోసం చేవూరు,రావూరు గ్రామాలలో జరిగే బలవంతపు భూ సేకరణ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలంటూ ఆయా ప్రాంతాలకు చెందిన భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. రామాయపట్నం పోర్టు అనుబంధ పరిశ్రమల కోసం చేవూరు, రావూరు గ్రామాల్లో ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ రామాయపట్నం పోర్టు బాధితుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తొలుత రామా యపట్నం పోర్టు బాధితుల సంఘం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి పోర్టు నిర్వాసితుల సంఘం కన్వీనర్ జి. వెంకటేశ్వర్లు, నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిఐటియూ జిల్లా ప్రధాన కార్యద ర్శి కె. అజయ్ కుమార్ తదితరులు ప్రసంగించారు. మీడియానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ 2013 చట్టం ప్రకారం 70 శాతం ప్రజల ఆమోదం ఉంటేనే భూముల తీసుకోవాల్సి ఉన్నారు. లేదంటే వేరే ప్రాంతానికి తరలి వెళ్లాలని ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా ఈ ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజల అభి ప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా బలవంతం గా భూ సేకరణ చేయటాన్ని తప్పుబట్టారు. జిల్లా అధికారులు చొరవ తీసుకొని ప్రజాభి ప్రాయ సేకరణ చేయాలని డిమాండ్ చేశారు. పోర్టు బాధితుల సంక్షేమ సంఘం నాయకు లు జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బలవంతంగా భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయానికి వస్తే భూమితో పాటు ఇండ్లను కూడా తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టా న్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, వారికి అనుకూలమైన పద్ధతులలో జీవోలు తయా రుచేసి నష్టపరిహారం ధర నిర్ణయించడం వలన రైతులు,నిర్వాసితులు తీవ్రంగా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రామాయపట్నం పోర్టు బాధితులు , నాయకులు

నష్టపోయారన్నారు. 2013 చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని కలెక్టర్ హరినారాయణన్‌కు సమర్పించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. శ్రీరాములు, మాలే వెంగయ్య, సిఐటియు జిల్లా నాయకులు అల్లాడి గోపాల్, ఎస్.కె. రెహనా బేగం, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్. కె. మస్తాన్ బీ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి. రమణ, ఫోర్టు బాధితుల సంఘం నాయకులు జీవీబీకుమార్, ఎస్.ఎ. గౌస్, పి. పెంచలయ్య, చేవూరు, రావూరు గ్రామ నాయకులు ఆయా గ్రామాల బాధిత ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం

శిక్షణ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాజకీయ శిక్షణ తరగతులు మంగళవారం మండలంలోని జొన్నవాడ గ్రామంలో ప్రారంభమైంది.ఈ శిక్షణ తరగతులు రెండు రోజులపాటు జరుగుతాయి. ఈ శిక్షణ తరగతులను మొదటి రోజు వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు ముత్యాల నాగయ్య సంఘం జెండాను ఎగుర వేసి ప్రారంభించారు. శిక్షణ తరగతులకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యా ద్రి ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. ఉదయం పూట పాఠం పార్టీ కార్యక్రమం సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ్మ రాజు బోధించారు. మధ్యాహ్నం పూట పాఠం పార్టీ నిర్మాణం ప్రజా సంఘాలు అనే అంశంపై పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు బోధించారు.ఈ శిక్షణ తరగతులకు సంఘీభావం తెలియజేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూల వెంగయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాల్ హాజరై సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, జిల్లా ఆఫీస్ బేరర్స్ నక్క రాధయ్య, పి.పెద్దబ్బయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి దేవ కుమారి, కోరికల విజయమ్మ, నాగమ్మ, హజరత్మ ,మోడేగుంట రామచంద్రయ్య ,పి మధు, తంబి రమణయ్య ,మండల నాయకులు కందికట్టు వెంకటర మణయ్య, ఎం సురేష్, మల్లికార్జున, బి.రఘురామయ్య, జి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం మోహన్‌రావు

నూతన కార్యాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం, 60 అడుగుల రోడ్డులోని సచివాలయం దగ్గర నూతనంగా నిర్మించిన గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ సబ్ డివిజన్ కార్యాలయం భవనాన్ని ఎంఎల్‌శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ ఎం. శ్రీనివాసులు రెడ్డి, డిఈ రామ్మోహ్మన్‌రావు, గుడ్లూరు ఎఇ సిహెచ్ రాజశేఖర్ ఉన్నారు.

ఘనంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి- కందుకూరు : కందుకూరు పట్టణంలోని శ్రీ గాయత్రీ ఐఐటి అండ్ మెడికల్ అకాడమి, డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ సిహెచ్ రామక్రిష్ణ ఆధ్వర్యంలో "స్పోర్ట్స్ వీక్"కార్యక్రమం వారం రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు.. సంవత్సరమొత్తం చదువుల ఒత్తిడి తోఉన్న విద్యార్థులలో మానసిక వికాసం పెంపొం దించే విధంగా కబడ్డీ, కోకో,వాలీబాల్, క్రికెట్ ,రన్నింగ్ వంటి ఆటల పోటీలను చేపట్టారు. డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్, ప్రిన్సిపాల్ ఉషాచంద్రిక, గీతాశ్రీనివాసరావు, పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సర్వేయర్‌పై దాడికి ఖండన


ప్రజాశక్తి-కందుకూరు : కావలి పట్టణ పరిధిలోని మద్దూరుపాడు వద్ద ఆర్‌టిసి బస్సు డ్రైవర్ రామ్ సింగ్‌పై వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రౌడీలు దాడిచేసిన సంఘటన మరువకముందే పీలేరు మండల తహశీల్దార్ కార్యాల యంలో సర్వేయర్‌పై వైసిపి రౌడీలు అనిల్ రెడ్డి , సునీల్ రెడ్డి రెచ్చిపోయి దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులు , అధికారులకు భద్రత లేకుండా పోయిందన్నారు.

వికలాంగులకు భోజనాలు

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా సోమవారం గుంటూరు వాస్తవ్యులైన కీ.శే. బందా వెంకట సత్య సుందర శేషు జయంతి సందర్భంగా వారి భార్య లక్ష్మీ చౌడేశ్వరి, కుమార్తెలు, అల్లుళ్ళు, కుటుంబ సభ్యుల సహకారంతో కందుకూరు స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు సభ్యులు చీదెళ్ళ కృష్ణ పాల్గొన్నారు.

బస్సు యాత్రను అడ్డుకోలేరు : వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు : సామాజిక సాధికార బస్సుయాత్ర చేసే హక్కు వైయస్‌ఆర్పిపి మంత్రులకు, ఎంఎల్‌ఎ లకు లేదని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు క్షమాపణలు చెప్పాలని లేకపోతే బస్సుయాత్రను అడ్డుకుంటాం అని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గోచిపాతల మోష్ మాట్లాడటం విడ్డూరంగా వుందని వైసిపి నెల్లూరు జిల్లా కార్యదర్శి చీమల వెంకట రాజా పేర్కొన్నారు. అయితే వైసిపి మంత్రులను, ఎంఎల్‌ఎ లను క్షమాపణ అడిగేస్థాయి గానీ, బస్సుయాత్రను అడ్డుకునే దమ్ము, ధైర్యము కాని మోషే లాంటి రాజకీయ నీతి, నిజాయితీ, విలువలు లేని వ్యక్తులకు లేవని రాజా అన్నారు.



చీమల వెంకట రాజా, వైసిపి జిల్లా కార్యదర్శి

పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కోటకట్ట ప్రాంతంలో ఉన్న ముస్లిముల శ్మశాన వాటికలో పిచ్చి మొక్కలు పెరిగి అంత్యక్రియలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందిగా ఉందని, అక్కడ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శ్మశాన వాటికను శుభ్రపరచాలని కందుకూరు ఎంపిడిఒ బాధ్యులు ముస్తఫా, నసీర్, సందానీలు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.

'జగనన్నకు చెబుదాం' అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పలు సమస్యలపై ప్రజలు అందించే అర్జీలను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లో తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డిఆర్‌ఓ లవన్నతో కలిసి కలెక్టర్ జగనన్నకి చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, డి ఆర్ డి ఏ, మెప్మా, హౌసింగ్ పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, నాగరాజు, సర్వే రికార్డులు ఏడి హనుమాన్ ప్రసాద్, డీఈవో గంగాభవాని, ఇరిగేషన్ ఎస్ ఈ కష్ణమోహన్ ఉన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ఎస్‌పి కార్యాలయంలో..

స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమానికి 140 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం 'స్పందన' కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిరాశ్రయులయిన వద్ద తల్లిదండ్రులను ఆస్థి కోసం వేధించడం, నిర్లక్ష్యం చేసే పిల్లలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడిషినల్ ఎస్‌పి (అడ్మిన్) డి. హిమవతి తదితరులు పాల్గొన్నారు.

రైతులతో కిటకిటలాడిన 'స్పందన'

జిల్లాలో రైతులు తాము పంటలు సాగుబడి చేసుకొనేందుకు నీటిని విడుదల చేయాలని, సోమశిల ప్రాజెక్టు మరమ్మత్తు పనులు పూర్తి చేసి జిల్లా రైతాంగం వ్యవసాయం చేసుకొనేందుకు చర్యలు తీసుకోవాలని, రామయపట్నం పోర్టు ప్రాంతంలోని చేవూరు, రావూరు గ్రామాల్లో అనుబంధ పరిశ్రమల స్థాపన పేరుతో జరిగే బలవంతంగా భూ సేకరణ ఆపాలంటూ 'స్పందన' కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి రైతులు తమ సమస్యలను తీసుకెళ్లారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రైతుల అభ్యర్థన మేరకు నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవడానికి త్వరలో సాగునీటి సలహా మండలి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎం. హరి నారాయణన్ రైతులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పంట పొలాలకు సాగునీరు అందించాలని జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన రైతులు కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు స్పందించిన కలెక్టర్ తాగునీటి అవసరాలు, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దష్టిలో పెట్టుకుని సాగునీటి సలహా మండలి సముచిత నిర్ణయం తీసుకుంటుందని రైతులకు చెప్పారు.

భూ ఆక్రమణలను అడ్డుకుంటాం : సిపిఎం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పేదలు పోరాడి సాధించుకొన్న భూములను ఆక్రమించేందుకు వైసీపీ నాయకులు చేస్తున్న కు ట్రను అడ్డుకొంటామని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య పేర్కొన్నారు. సోమ వారం తోటపల్లిగూడూరు మం డలం నరుకూరులో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాల్తీ రెడ్డి రమణమ్మ, పచ్చా మధు, బండి శౌరి, ఈపూరు లక్ష్మయ్య ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెంక య్య మాట్లాడారు. మండలంలోని పాపిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలో 497, 498 సర్వే నంబర్లలోని సుమారు 12 ఎకరాల మిగులు భూములను సిపిఎం ఆధ్వర్యంలో పేదలు పోరాటం చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే ఈ భూముల్లో 5 ఎకరాలను వైసిపి నాయకులు తలమంచి సురేంద్ర బాబు పోర్జరీ సర్టిఫికెట్లతో కుటుంబ సభ్యుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయిం చుకొన్నారని ఆయన చెప్పారు. భూమిని ఆ క్రమించుకొనేందుకు వైసీపీ నే త సురేంద్ర బాబు చేసిన ప్రయ త్నాన్ని పేదలు అడ్డుకున్నారన్నారు. పేదలకు అండగా నిలవాల్సిన అధికారు లు, పోలీసులు వైసీపీ నేతకు తొత్తులుగా మారి తనతో పా టు సిపిఎం నాయకులపై క్రమంగా కేసులు బనాయిస్తున్నారన్నారు. కలెక్టర్ జో క్యం చేసుకొని మిగులు భూ ములను పేదలకు ఇళ్ల స్థలాల కింద పంపిణీ చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం ప్రతినిధులు ఉన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో వ్యవసాయ రంగంతో పాటు ఉద్యాన, పాడి పరిశ్రమలను కూడా అభివద్ధి చేసేలా సంబంధిత శాఖల అధికారులు దష్టిం సారించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్ బాబు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యలు, సంబంధిత అధికారుల కషి వలన ఖరీఫ్ సీజన్లో దిగుబడి బాగా వచ్చి ప్రభుత్వం కొనుగోలు చేసే అవకాశం లేకుండానే మంచి గిట్టు బాటు ధర లభించడంతో రైతులు ఎంతో సంతోషంగా వున్నారన్నారు.జిల్లాలో వర్షాభావ పరిస్థితి వలన 59 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడం జరిగిందని, ఈ పరిస్థితులను దష్టిలో వుంచుకొని రబీ సీజన్లో సాగు నీరు విడుదల పై సాగునీటి సలహా మండలి సమావేశాన్ని ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ జిల్లాలో క్రమం తప్పకుండ గ్రామ, మండల, జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాలు నిర్వహించుకొంటూ, రైతాంగ సమస్యలను ఈ సమావేశాల్లో చర్చించుకోవడం, తద్వారా రైతాంగ సమస్యలను పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. కందుకూరు శాసన సభ్యులు మాట్లాడుతూ, నేడు జిల్లా లో వర్షాభావ పరిస్థితుల వలన 59 శాతం మేర తక్కువ వర్షపాతం నమోదు కావడం వలన ఈ రబీ సీజన్లో రైతులకు అవసరమైన సాగు నీరు ఇవ్వడంలో వ్యవసాయ, ఇరిగేషన్ తదితర సంబంధిత శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలన్నారు.

జీన్‌హెన్రీ డ్యూనంట్‌కు నివాళి


నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఛైర్మన్, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర రెడ్డి, ఎం.ఎల్.సి. ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ ను స్థాపించిన జీన్ హెన్రీ డ్యూనంట్ వర్ధంతిని రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. నెల్లూరులో జీన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి రెడ్ క్రాస్ కోశాధికారి పి. సురేష్ కుమార్ జైన్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్ పూల మాలను వేసి నివాళులు అర్పించారు. డి రాజేంద్రప్రసాద్ మాట్లాడారు.

ఈవిఎంల తనిఖీ పూర్తి

నెల్లూరు : ఎన్నికల ప్రక్రియ లో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువు లోగా తనిఖీ పూర్తి చేయాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయ ఆవరణలో ఉన్న ఓటింగ్ యంత్రాల గోడౌన్లో ఈవీఎంల పర్యవేక్షణ అధికారి , బెల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈవిఎంల తనిఖీ ప్రక్రియను కలెక్టర్ సోమవారం మరోసారి పరిశీలించారు. ఈ వి ఎం ల పర్యవేక్షణ అధికారి, తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ బి.చిన ఓబులేసు, ఆర్డీఓ మాలోల ఉన్నారు.

'తలమంచి'కి కీలక బాధ్యతలు

ప్రజాశక్త-తోటపల్లిగూడూరు : ఇప్పటికే వైసిపి గ్రీవెన్స్ ప్రెసిడంట్ జిల్లా అ ధికార ప్రతిని ధి, సచివాలయల కన్వీనర్ వంటి రాజకీయ పదవుల్లో రాణిస్తున్న తోటపల్లిగూ డూరు మండలం కోవెరపాలెం సర్పంచ్ తలమం చి సురేంద్ర బాబును తాజాగా మరో కీలక పదవి వరించింది. 2024 సార్వత్రిక ఎన్నికలను పుర స్కరించుకొని సర్వేపల్లి నియోజకవర్గ ప్రతినిధి" గా ఎంతో కీలకమైన బాధ్యతకు వ్యవసాయ శా ఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తలమంచిని ఎంపిక చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియో జవర్గాలకు ఎంపికైనా 175 మంది ప్రతినిధులకు తాడేపల్లిలో ఓటర్ల సవరణ, ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై శిక్షణా కార్యక్ర మం ఏర్పాటు చేశారు. శిక్షణకు హాజరు కావాల్సిందిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సర్వేపల్లి నియోజక వర్గం ప్రతినిధి సురేంద్ర బాబుకు పిలుపు వచ్చింది.



తలమంచి సురేంద్రబాబు

ఎంపిడిఒ బాధ్యతలు స్వీకరణ


ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలో ఎంపిడిఒగా ప్రత్యూష సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపిడిఒగా పనిచేస్తున్న కన్నం హేమలత డిఎల్డిఒగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. హేమలత స్థానంలో ప్రత్యూష బాధ్యతలు స్వీకరించారు.

గురుకుల పాఠశాలను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : ముస్లిం మైనారిటీ గురుకుల పాఠశాలను అభివద్ధి చేయాలని కలెక్టర్‌కు అఖిలపక్ష నాయకులు వినతిపత్రం అందజేశారు. తిక్కన ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో బారా షహీద్ దర్గా ముస్లిం మైనారిటీ గురుకుల పాఠశాల అభివద్ధి కార్యక్రమాల విషయంపై అఖిలపక్ష నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.. నాయకులు నాయకులు సాబీర్ ఖాన్ సిరాజ్ షబ్బీర్ మౌలానా అజీజ్, రసూల్ రియాజ్ సత్తార్ జాఫర్ ఖాన్ రహమత్ మున్నా హాఫీజ్ ఉన్నారు.

చంద్రబాబునాయుడును విడుదల చేయాలి : టిడిపి

ప్రజాశక్తి -లింగసముద్రం : టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ చంద్రబాబు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని మొగిలిచర్ల టిడిపి నాయకులు గ్రామంలోనే దత్తాత్రేయస్వామి ఆలయంలో 111 టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. సోమవారం టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి నాయకులు మక్కెన రమేష్,పల్లపోతు నరసింహం, అంగు లూరి చిన్న కొండయ్య,నవ్వులూరి చెంచురాములు, గంగాడి నరసింహం,పడిదపు గోపి,బాసం కొండలరావు,పల్లపోతు రత్తయ్య,పల్లపోతు నాగేశ్వరరావు,మలిశెట్టి శివ,మాల్యాద్రి,శ్రీను ఉన్నారు.



టెంకాయలు కొడుతున్న టిడిపి నాయకులు

మండపం పనులు ప్రారంభం

ప్రజాశక్తి- కందుకూరు : రూ. 4 కోట్లతో నిర్మించతలపెట్టిన కందుకూరు అంకమ్మ తల్లి అలివేటి మండ పనులను ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. కందుకూరు పట్టణంలో నూతనగా నిర్మాణ మైనగ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం ఆవరణములో 4 కోట్లతో నిర్మిస్తున్న అనివేటి మండపం పనులను ప్రారంభించి ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడారు. ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు ఉన్నారు.

బైకు చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గుడ్లూరు : ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని దొంగలు ఎత్తుకొని పోయారని గుడ్లూరు మండలం కొత్తపేట కొమ్ముపాల్యానికి చెందిన బాధితుడు విజయ్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. గుడ్లూరు లో స్థానిక మామిడి చెట్ల దగ్గర ద్విచక్ర వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి మూత్ర విసర్జన కోసం పోయ్ వచ్చేసరికి ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు తీసుకొని పోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ద్విచక్ర వాహనం చోరీపై విచారణ తెలుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



‘శ్రీ చైతన్య’ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన డిగ్రీ రెండవ, నాలుగవ సెమిస్టర్ ఫలితాలలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు అన్ని కోర్సులలో యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ మార్కులను, పట్టణ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి టాపర్స్‌గా నిలిచారు. 4వ సెమిస్టర్ ఫలితాలలో బిఎస్‌సి (ఎంఎస్‌సిఎస్) విభాగంలో జె.దీపక్ 9.80, షేక్.షరీనా 9.80, అమూల్య 9.78.పాయింట్లతో పట్టణ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. బిఎస్‌సి (బిసిపిఎ) విభాగంలో ఎస్.మనుశ్రీ9.58, జి.మనోజ్ఞ 9.54.బిసిఎ విభాగంలో టి.జ్ఞానలత 8.66, పి.భాను 8.64.బీకాం విభాగంలో పి.ప్రమీల 9.19, యు.కవిత 9.16.బి.ఎ విభాగంలో ఎం.శ్రీహరాణి 8.91, వై.శ్రీద్య 8.77 అత్యుత్తమమైన పాయింట్లను సాధించారు. 2వ సెమిస్టర్ ఫలితాలలో బిఎస్‌సి (ఎంఎస్‌సిఎస్) విభాగంలో పి.పావని 9.85, అక్షయ 9.66, కావ్య 9.38 పాయింట్లతో పట్టణ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. బిఎస్‌సి (ఎంపిసిఎస్) విభాగంలో పి.సుష్మ 9.06, సి.హెచ్.అపర్ణ 8.85.బీకాం విభాగంలో ఎస్.ధన్యశ్రీ హిమజ 9.78", పాయింట్లతో యూనివర్సిటీ స్థాయి ర్యాంక్, పట్టణ ప్రథమ స్థానం సాధించారు. షేక్.ఆయేషా 8.94., బిసిఎ విభాగంలో కె.స్నేహలత 9.39, డి.జయకీర్తన 9.22. బి.ఎ విభాగంలో సి.హెచ్.శ్రావణి 8.12, జి.విక్రమ్ 7.87 అత్యుత్తమైన పాయింట్లను సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఏర్పాటుచేసిన సాంకేతికపరమైన అంశాలను విశదీకరిస్తూ, నిరంతరం వాటిని పర్యవేక్షిస్తూ ఉత్తమ బోధన చేయడం వల్ల ఇంతటి ఘన విజయాలను సాధించినట్లు తెలిపారు. తమ కళాశాలలో విద్యార్థులకు అత్యుత్తమ విలువలతో కూడిన విద్యతో పాటుగా వివిధ సామాజిక అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం, అలాగే "స్పోర్ట్స్ అండ్ గేమ్స్", "ఎన్‌ఎస్‌ఎస్ విభాగాలలో" విద్యార్థులను ప్రోత్సహించడం, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. అనంతరం అత్యుత్తమైన మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ పి.జానకిరామ్, వి.కృష్ణరాజు, ఎస్.మధు, ఎస్.వెంకయ్య, పి.వి.ఎస్.ప్రసాద్, ప్రిన్సిపాల్ పి.వి.రావు, రవికాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ వెంటే రౌడీమూకలు



ప్రజాశక్తి-కావలి : గూండాయిజం, రౌడీయిజం చేసే వ్యక్తులు ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి వెంటే ఉన్నారని జనసేన పార్టీలో కానీ, జనసేన నేతలు కానీ ఎవరూ లేరని జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సుబ్బు వెంకటసుబ్బయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి రవిశేఖర్, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయిదీలిల్, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధాకర్ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కావలిలో జరిగిన ఆర్‌టిసి బస్సు డ్రైవర్‌పై దాడి ఘటనలో జనసేన, టిడిపి, బిజెపి పార్టీ వారిపై ఎంఎల్‌ఎ ప్రతాప్‌కుమార్ రెడ్డి నిందలు వేశారని తెలిపారు. గూండాయిజం, రౌడీయిజం చేసే వారు ఎంఎల్‌ఎ వెనుకనే ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంఎల్‌ఎ ప్రతాప్ కుమార్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. జనసేన పట్టణ గౌరవ అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, నాగార్జున, శ్రీను, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి-కోవూరు : 40ఏళ్ళ నుండి ప్రభుత్వ భూమిని సాగు చేస్తున్న భూమికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తలుపు శేషయ్య కుటుంబసభ్యులు స్థానిక తహశీల్దార్‌కు వినతి అందజేశారు. దాంతో వెంటనే అధికారులు స్పందించారు. ఇందులోనే జగనన్న పక్కా గృహంలో మంజూరు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బారావు, సిఐటియు నాయకులు రమేష్, ఆవాజ్ కమిటీ సభ్యులు షేక్ అబ్దుల్ లతీఫ్, చాంద్‌బాషా పాల్గొన్నారు.

నేడు, రేపు ‘గడపగడపకు మన ప్రభుత్వం’

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని వెంగళరావునగర్ సచివాలయం పరిధిలో మంగళ, బుధవారాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సంబంధిత గ్రామసచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు, గ్రామస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె కోరారు.

టిడిపి బూత్ ఇన్‌ఛార్జుల సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ఎంఎల్‌ఎ, నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు ఉదయగిరి మండల బూత్ ఇన్‌ఛార్జుల సమావేశాన్ని సోమవారం మండల అధ్యక్షుల చింతలచెరువు బయన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక చెంచలబాబు అతిథి గృహంలో మండల స్థాయి సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడారు. 27వ తేదీ ఎన్నికల కమిషన్ విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌ను ప్రతి బూత్ ఇన్‌ఛార్జులు ఆధ్యంతం ప్రతి ఓటరును వెరిఫికేషన్ చేసి, ఓటర్లలు చేర్పులు నమోదు చేసి డబుల్ ఎంట్రీలను గుర్తించి బిఎల్‌ఒ, ఆర్‌ఒల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రతిఓటు కీలకమని, బూత్ నాయకులు గుర్తించి ఈ సర్వేను 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో మండల బూత్ ఇన్‌ఛార్జులు, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఆర్‌డిఒను కలిసిన ఎంపిడిఒ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.మధులతను సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఎంపిడిఒ అధికారి పి.ఐజాక్ ప్రవీణ్, పరిపాలనాధికారి కె.శ్రీనివాస రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

అభివృద్ధి పనులు పరిశీలన



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల) : మండల కేంద్రమైన చేజర్ల గిరిజన కాలనీలో గ్రామపంచాయతీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం చేజర్ల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి పరిశీలించారు. చేజర్ల గ్రామపంచాయతీ సాధారణ నిధులను ఉపయోగించి గిరిజన కాలనీలో సైడ్ కాలువల నిర్మాణం చేపట్టారు. జరుగుతున్న పనులను ఎంపిడిఒ పరిశీలించి నిర్మాణాలు నాణ్యతతో నిర్మించి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని గ్రామ సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లుకు సూచించారు. చేజర్ల గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించి గ్రామాన్ని ముందుకు తీసుకువెళ్తామని తెలియజేశారు. ఆయనవెంట గ్రామ సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు వంగవరపు ఆనంద రెడ్డి, తదితరులున్నారు.

జగనన్నకు చెబుదాం..

ప్రజాశక్తి-సంగం : తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఒ. గోపి సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి వారి సమస్యను పరిష్కారం చేయాలని సూచించారు. తరుణవాయి గ్రామంలో రేషన్ పంపిణీ జరగడం లేదని గ్రామానికి చెందిన నాయకులు కోటారెడ్డి తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. తహశీల్దార్ నాగరాజు స్పందించి వెంటనే రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ ఆధ్వర్యంలో ప్రజల సొమ్ము దోపిడీ

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను, ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నారని, కావలి బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్ ఆరోపించారు. సోమవారం ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడి కేసులో టిడిపి, బిజెపి, జనసేన పై ఎంఎల్‌ఎ ఆరోపణలు చేసి మాట్లాడటం సరి కాదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంఎల్‌ఎ కావలి ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఇటీవల కావలి ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సోమవారం ఆత్మకూరు ఆర్‌టిసి డిపోలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అక్టోబర్ 26వ తేదీన కావలి మద్దూరుపాడు వద్ద వెళుతున్న బస్సును ఆపి డ్రైవర్‌ను, కాలితో తన్నుతూ పిడి గుద్దులతో దాడి చేసిన ఘటన అత్యంత దారుణమన్నారు. ఈ సంఘటన వాట్సప్, ఫేస్‌బుక్‌లో వైరల్ అయిందని తెలిపారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిపై అత్యంత దారుణంగా దాడి జరుగుతుంటే బస్సులో ప్రయాణికులు చుట్టుపక్కల ప్రజలు ఉన్నప్పటికీ వారిని అడ్డం తీసే ప్రయత్నం కూడా చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. అనేక సందర్భాలలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం జరిగిందని, ఇది ప్రజాస్వామ్యానికి భంగం లాంటిదని, ఇటువంటి సంఘటనలను తీవ్రంగా ఖండించాలన్నారు. అనంతరం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ఎన్.భాస్కర్, షేక్ మొహమ్మద్ అలీ, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏ.ప్రతాప్ రెడ్డి, కార్మిక సంఘం నాయకులు పెంచలయ్య, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు కే సుధీర్, ప్రసంగించారు. ఈ ధర్నాకు సంఘీభావంగా సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వి నాగయ్య, కొండమూరి హాజరత్తయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రిజ్వాన్ హాజరై మద్దతు తెలియజేశారు. ధర్నా కార్యక్రమంలో ఎం.చెన్నయ్య, సుందరయ్య, ఎస్‌డి ఇస్మాయిల్, టి.బాలకృష్ణ, తదితర కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్‌టిసి కార్మికులు

సాయిపేట సచివాలయానికి కంచె

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని సాయిపేట సచివాలయం, రైతు భరోసా కేంద్రాలకు గ్రామస్థులు సోమవారం కంచె నాటిన వైనం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం సచివాలయం రైతు భరోసా కేంద్రం నిర్మించి ఉన్న ప్రాంతం ఒకప్పటి బిసి కాలనీకి కేటాయించిన స్థలంగా ఉంది. ఇక్కడ సుమారు 200 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం వారు కొత్తగా ఏర్పాటు చేసుకున్న బిసి కాలనీలో ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. కొన్నేళ్లుగా ఈ ప్రాంతం చెట్లు నిండి ఉండేది. సుమారు రెండు ఎకరాలు ఉన్న ఈ స్థలంలో ఇటువంటి నిర్మాణాలు ఉండేవి కాదు ఒక చర్చి మాత్రమే ఇక్కడ ఉండేది. అయితే వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇక్కడ ఉన్న స్థలాన్ని చీకించి రైతు భరోసా కేంద్రం సచివాలయాన్ని నిర్మించారు. నాలుగేళ్ల పాటు ఎవరూ అభ్యంతరాలు తెలుపలేదు. అయితే ఆదివారం రోజు స్థలానికి సంబంధించిన కొందరు వచ్చి తమను సచివాలయం కానీ రైతు భరోసా కేంద్రం గానీ నిర్మించుకునేందుకు ఎవరూ అనుమతులు అడగలేదని తమకు ఎటువంటి భూమికి సంబంధించిన నష్ట పరిహారం చెల్లించలేదని అందుకే తన స్థలం వరకు కంచె నాటుతున్నామంటూ తెలిపారు. ఈ క్రమంలో బాలిక అనే మహిళతో పాటు ఇంకా కొంత మంది కంచె నాటేశారు. ఈ విషయంపై పిఆర్‌ఇ శ్రీనివాసులు, ఎంపిడిఒ బ్రహ్మయ్యను వివరణ కోరగా.. అదే పెద్ద సమస్య కాదని పోలీసులకు చెప్పామని, తీసేస్తారని చెప్పడం గమనార్హం. అయితే తమ అనుమతి లేకుండా తమ స్థలాల్లో భవనాలు నిర్మించే హక్కు ఎవరిచ్చారని, తమ పేర్లు చెప్పి ప్రభుత్వం వద్ద నుండి పెద్ద ఎత్తున స్థల సేకరణకు డబ్బులు వసూలు చేశారని, తమకు సమాచారం ఉందని బిసి కాలనీవాసులు అంటున్నారు. ఏదేమైనా తమ అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు ఏర్పాటు చేయడం తప్పు అని, తమకు న్యాయం జరగకపోతే కోర్టు నోటీసులు ఇస్తామని అంటున్నారు.


కంచె వేసిన బిసి కాలనీ వాసులు

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఉల్లాసంగా ఉంటారని ఎస్ఆర్‌జెడి కళాశాల కరస్పాండెంట్ ఎస్. రాధాకృష్ణయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ సామల రామయ్య, జానకమ్మ, డిగ్రీ కళాశాలలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అండర్ కళాశాల, కబడ్డీ, చెస్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ ఎస్ రాధాకృష్ణయ్య విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డాక్టర్ సునీత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వ్యవహరించారు. ఈ పోటీల గురించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ కళాశాలలో కబడ్డీ, చెస్‌పోటీలు ప్రతి సంవత్సరం అత్యధిక కళాశాలలు పాల్గొన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యం, మానసిక ఆరోగ్యం అభివృద్ధి చెందుతాయన్నారు. ఫైనల్ మ్యాచ్ డాక్టర్ ఎస్ఆర్‌జెడి కళాశాల ఆత్మకూరు, శ్రీ సాయి కళాశాల కావలికి ఫైనల్స్ జరుగుతుందని సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ క్రమంలో యూనివర్సిటీ అబ్జర్వర్ డాక్టర్ ఆర్ మల్యాద్రి, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ టి.శ్రీనివాసులు రెడ్డి, పిడి సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు, జెబి కళాశాల ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో మెరుగైన వైద్య సేవలు



ప్రజాశక్తి-మర్రిపాడు : జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వైసిపి కన్వీనర్ బొర్రా పెద్దిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పల్లవోలు సచివాలయంలో సురక్ష వైద్యశిబిరాన్ని ఎంపిడిఒ నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఇంటి వద్దకే వైద్యం అందుతుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పలువురు నాయకులు పరిశీలించి తయారుచేసిన పలురకాల ఆహార పదార్థాలను రుచి చూశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మస్తాన్ ఖాన్, స్థానిక సర్పంచ్ బిల్లుపాటి రమాదేవి, ఎంపిటిసి గీత, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు యాదవ్, అల్లంపాడు గ్రామ సచివాలయ కన్వీనర్ షేక్ మౌలాలి, వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఆరోగ్య మండల విస్తరణాధికారి కొండారెడ్డి, వైసిపి నాయకులు గంగినేని రవీంద్ర బాబు, నారాయణ స్వామి, బత్తల మల్లికార్జున, కల్లూరి జనార్దన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి జెడ్‌పి హైస్కూల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొని పలురకాల పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆరోగ్య పరిరక్షణ కోసమే ముఖ్య మంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. సర్పంచ్ రాగి దివ్య, ఉపసర్పంచ్ పాలూరు కొండారెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు ములక శ్రీనివాస రెడ్డి, బొర్రా మస్తాన్ రెడ్డి, వార్డు సభ్యులు ఆవుల ప్రభాకర్, గుణపాటి మహేష్ రెడ్డి, పుల్లా రవి, వేమ య్య, సుద్దుల శ్రీను, మాల్యాద్రిరెడ్డి పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : రాష్ట్రంలో ప్రతి పేదవాళ్లకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చెన్నారాయినిపాలెంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బాబు ఆధ్వర్యంలో ఎంపిడిఒ వెంకట సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఎ రామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పేదవారి కోసం సంక్షేమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సిఆర్‌పాలెం, డాక్టర్ సీమ తపస్సు, మండల యువత నాయకులు మేకల శ్రీనివాసులు, స్థానిక నాయకులు పవన్‌కుమార్ రెడ్డి, రాఘవేంద్ర, వ్యవసాయ సహాయకులు దీప్తి, తదితరులున్నారు.

విజయవంతంగా బహిరంగ సభ

ప్రజాశక్తి-ఉదయగిరి

వైసిపి చేపట్టిన సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభను ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. సోమవారం నియోజకవర్గంలోని వింజమూరులో ప్రారంభమైన సామాజిక సాధికార యాత్ర ఉదయగిరి బస్టాండ్ సెంటర్ చేరుకొని మంగళ హారతులు పూలస్వాగతాల నడుమ బాణాసంచారాలు మేళతాళాలు తప్పెట్లతో హైస్కూల్ ప్రాంగణంలోని బహిరంగ సభ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ బహిరంగ సభతో ఉదయగిరి నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో డిప్యూటీ సిఎంలు నారాయణస్వామి, అంజద్ భాషా, మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎస్‌సి ఎస్‌టి బిసిలను పాలితులుగా ఉన్న స్థాయి నుంచి పాలకులుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అని అన్నారు. 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు బిసిలే పార్టీకి వెన్నెముక అంటూ బిసిల ఓట్లతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఒక్క రాజ్యసభ సీటు కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితన మంత్రివర్గంలో 70 శాతానికి పైగా ఎస్‌సిలను ఎస్‌టిలను బిసిలను భాగస్వాములను చేసుకోవడం దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రస్తుతం రాబోయే 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఒక్కడే ఒకవైపు ఉన్నాడని, చంద్రబాబు నాయుడు కూటమి పేరుతో పొత్తు పెట్టుకొని ముందుకు వస్తున్నాడని జగన్మోహన్ రెడ్డి పొత్తు ప్రజలతోనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవని ప్రతి కుటుంబానికి నేరుగా లబ్ది పొందడం ఈ ప్రభుత్వంలోనే జరుగుతుందని ఈ విషయం ప్రజలందరూ గుర్తించాలని కోరారు. కరోనా విపత్తులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయినా సరే తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో చేయలేని విధంగా ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి చేసి చూపించాడని తెలియజేశారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, పార్టీ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, నెల్లూరు నగర మేయర్ పొట్లూరి.స్రవంతి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి


సభకు హాజరైన జనం



ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని ఆర్లపడియా పంచాయతీలో కారుమంచి అన్నమ్మ కుటుంబానికి వైఎస్ఆర్ తక్షణ ఆర్థికసాయాన్ని సర్పంచ్ ముట్టుకుందు లక్ష్మీనారాయణమ్మ అందజేశారు. సోమవారం కృష్ణంపల్లి సచివాలయం పరిధిలోని కారుమంచి అన్నమ్మ మరణించడంతో నామినీగా ఉన్న కారుమంచి చిన్న వెంకటయ్యకి సర్పంచ్ చేతుల మీదుగా వైఎస్ఆర్ తక్షణ ఆర్థిక సాయం రూ.10వేలను అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ వెల్ఫేర్ అసిస్టెంట్, వలంటీర్లు పాల్గొన్నారు.



హెన్రీ డ్యూనాంట్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి : రెడ్‌క్రాస్ ఉద్యమస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ 123వ వర్ధంతి సందర్భంగా సోమవారం రెడ్‌క్రాస్ భవనంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ ఆదివారం రాత్రి కొత్తవలస వద్ద జరిగిన రైలు ప్రమాద బాధితులకు సకాలంలో సేవలందించిన విజయనగరం, విశాఖపట్నం జిల్లాల రెడ్‌క్రాస్ బృందాలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బాధ్యులు డి.సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, కె.హరినారపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎ జె మల్లేశ్వరరావు, గంధం రేవతి, విజయలక్ష్మి, పద్మావతి, బిఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న హమాలీల నిరసన

ప్రజాశక్తి కోవూరు

తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి హమాలీ కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమం సోమవారం 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నగర గౌరవాధ్యక్షులు పి.సూర్యనారాయణ మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి కార్మికులు తమ ఆందోళన తెలుపుతుంటే యాజమాన్యం మొండిగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ చేపడతామని తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. మిగతా గోదాములతో సమానంగా కూలీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, లారీ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి దామోదర్ రెడ్డి, సిఐటియు నాయకులు అల్లంపాటి.శీనారెడ్డి, ఇనమడుగు సెంటర్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న హమాలీలు


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మీటర్‌రీడర్స్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

రాష్ట్రంలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మీటర్ రీడర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రవిచంద్ర పేర్కొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో అనంతపురం, కడప జిల్లాల నుండి విజయవాడ వరకు బైక్ ర్యాలీతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా సోమవారం బోగోలుకు చేరుకున్న బైక్ ర్యాలీ బోగోలు బజార్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రవిచంద్ర మాట్లాడుతూ మొట్టమొదటి అసెంబ్లీ సమావేశాలలో మీటర్స్ రీడర్స్ సమస్యలపై మాట్లాడి ఈరోజు తమను పట్టించుకోవడం లేదని, కాంట్రాక్టర్ ఇచ్చే పీస్ రేటుతో బతుకు భారమవుతుందన్నారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ రేట్లు పెరగడంతో సామాన్య మానవులు బతకలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం మీటర్స్ లీడర్స్ సమస్యను పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ రమేష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్, పెంచల ప్రసాద్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

మంగళవారం 31 అక్టోబర్ 2023



భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

టీడీపీ కార్యకర్తకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు నగర పరిధిలోని నాల్గవ డివిజన్ 137వ బూత్ బీఎల్‌ఏ, టీడీపీ కార్యకర్త మావిళ్ల శ్రీనివాసులు తల్లి యానాదమ్మ సోమవారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు, నెల్లూరు నగర నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు పొంగూరు నారాయణ హుటాహుటిన మావిళ్ల శ్రీనివాసులు ఇంటికి వెళ్లి పరామర్శి ంచారు. యానాదమ్మ భౌతికకాయానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ ఆ కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. టీడీపీ వెన్ను ముఖ అయిన కార్యకర్తలను ఆదుకునేందుకు పార్టీ ఎప్పుడు ముందుంటుందని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో నారాయణ వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి నారాయణ

డిబేట్లకు రావాల్సిన అవసరం లేదు..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ:నెల్లూరు నగరం 6వ డివిజన్ లోని స్టోన్ హౌస్‌పేట తదితర ప్రాంతా ల్లో... మాజీ మంత్రి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పర్యటించారు. ఈ సందర్భంగా నారాయణ.. డివిజన్‌లోని షాపులు, ఇంటింటికి తిరిగి ప్రజల్ని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ... 2024లో టీడీపీ గెలుపునకు సహకరించాలని కోరారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లా డారు. ఏ డివిజన్‌లో పర్యటిం చినా...ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని ఆనం దం వ్యక్తం చేశారు. వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో రాజకీయం చేస్తుందని ఆరోపించారు. చంద్ర బాబును అన్యాయంగా అరెస్ట్ చేయడం హేమమైన చర్య అన్నారు. వైసిపి నేతలు కావాలని డిబేట్లో రండి చాలెంజ్లు విసురుతు న్నారని....డిబేట్లకు రావలసిన అవసరం నాకు లేదని స్పష్టం చేశారు. ఎందుకంటే. .నెల్లూరును అభివద్ధిని చేసింది నేనని తేల్చి చెప్పారు.

సంగంలో ఓ మోస్తరు వర్షం

ప్రజాశక్తి-సంగం

మండల వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈశాన్య రుతుపవనాల ప్రభా వంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు ప్రారంభమ వడంతో సంగంలో ఆకాశం నల్లటి దట్టమైన మేఘాలు కమ్ముకుని ఒక్కసారిగా ఓ మోస్తరు వర్షం కురిసింది.దీంతో మండలంలో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రజల నుంచి వచ్చిన అర్జిలను పరిశీలించి సమస్యలు పునరావతం కాకుండా పరిష్కార మార్గం చూపాలని కమిషనర్ వికాస్ మర్మత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆయన స్వీకరించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ



మాట్లాడుతున్న కమిషనర్

సమస్యలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లో పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలకు అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలలో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పారుదల కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి నీటి ప్రవాహానికి అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచినీటి సరఫరా, పార్కుల నిర్వహణ పనులను ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలన్నారు. అదేవిధంగా టిడ్కో గృహాలకు సంబంధించి వస్తున్న అభ్యర్థనలను విచారించి అర్హులందరికీ గృహాలు కేటాయిం చాలన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గుణాత్మక విద్యనందించాలి

ప్రజాశక్తి-కలువాయి

విద్యార్థులందరికీ గుణాత్మక విద్యనందించాలని ఎంఇఒ తెలిపారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్‌ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఆయా ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వహణపై మండలంలోఎంపిక కాపబడింది. 33 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష కేంద్రాలకు కేటాయించబడిన ఫీల్డ్ ఇన్వెస్ట్ గేటర్‌లకు (శివ సాయి డిగ్రీ కళాశాల డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు) శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలం లోని ప్రభుత్వ, ప్రయివేట్ యాజ మాన్యా లలోని 33 ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో 3,6,9 తరగతుల విద్యార్థులకు ఈ పరీక్ష నవంబర్ 3వ తేదీన నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు బాలకష్ణారెడ్డి, శేషగిరిరావు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ పరీక్షను ప్రధానో పాధ్యాయులతో కోఆర్డినేషన్ చేసుకుని



మాట్లాడుతున్న ఎంఇఒ

ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. విద్యా వ్యవస్థ బలాలు బలహీనతలు అంచనా, లో పాలను గుర్తించడం, తరగతిగది విషయ ంలో జోక్యం చేసుకొని విద్యాభ్యాసనలో తోడ్పాటున అందించాలి. గుణనాత్మక విద్య నందించే ప్రక్రియలో అందరూ జోక్యం కల్పించుకోవడం, ఉపాధ్యా యుల వత్తిపరమైన ఎదుగు దలకు తోడ్పాటు అందించాలన్నారు. అభ్యసనా లక్ష్యాలను చేరుకోవడం తదితర అంశాలను లక్ష్యాలుగా చేసుకుని, ప్రాథమిక అక్షరాస్యత అంకగణిత ప్రక్రియలలో, విద్యార్థుల సామర్థ్యాలు తెలుగు మీడియం వారికి తెలుగు గణితం ఆంగ్లం మాధ్యమం వారికి ఆంగ్లం గణితములలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా వల్లూరు కష్ణారెడ్డి, ఓబులేసు, కోఆర్డినేటర్ యానాదయ్యలు వ్యవహ రించారు. కార్యక్రమంలో ఎంపిక కాబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలి

సిపిఎం నేతల డిమాండ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

అవినీతికి పాల్పడుతూ అక్రమ సర్వే రిపోర్ట్‌లు ఇస్తున్నా మైపాడు గ్రామానికి చెందిన సర్వేయర్ తుమ్మల విజయ్ కుమార్ పై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఇందుకూరుపేట సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ సుబ్బయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో సర్వేయర్ తుమ్మల విజయ్ కుమార్ సొంత గ్రామమైన మైపాడులో పనిచేస్తూ అనేక అక్రమాలకు పాల్పడడంతో అనేక ఫిర్యాదులు తమకు అందాయని, సదరు సర్వేయర్ ఆగస్టు 28వ తేదీన నెల్లూరు కలెక్టరేట్ లోని డిపిసి సెంటర్‌కు డిప్యూటేషన్ పై వెళ్లినా కూడా సదరు సర్వేయర్ ఇప్పటికీ మైపాడులో అక్రమంగా సర్వే రిపోర్టులు



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ఇస్తూ పలు దొంగ రిజిస్ట్రేషన్ లకు పాల్పడుతున్నారన్నారు. ఉదాహరణకు ఈనెల 9వ తేదీ నారపరెడ్డి కామేశ్వరమ్మ సన్నాఫ్ బలరామిరెడ్డి ఇంటి రిజిస్ట్రేషన్‌కు అక్రమ సర్వే రిపోర్టును ఇచ్చారన్నారు. అధికారులు స్పందించి తప్పుడు సర్వే రిపోర్ట్ ఇస్తున్న సదరు సర్వేయర్ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో సదరు సర్వేయర్ పై పలు ఫిర్యాదులు ఉన్నాయని వాటన్నిటిని పరిగణంలోకి తీసుకొని అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ మండల అధ్యక్షుడు చీమకుర్తి శ్రీనివాసు లురెడ్డి, సిపిఎం నేతలు పాల్గొన్నారు. ఇదే విషయమై మండల సర్వేయర్ హరినాథ్ రెడ్డిని వివరణ కోరగా సదరు సర్వేయర్ తుమ్మల విజయ్ కుమార్ ఆగస్టు 28వ తేదీన డిప్యూటేషన్ పై కలెక్టరేట్ లోని డిపిసి సెంటర్ కు వెళ్లడం జరిగిందని తెలిపారు. మైపాడులోని ఒకటి, రెండు సచివాలయాలకు ,ప్రస్తుతం సర్వేయర్ సమీర్ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-విడవలూరు

మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ రామిరెడ్డి విజయ్ భాను రెడ్డి మాట్లాడుతూ గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు విడవలూరు మండలం వరిణి గ్రామంలో నాయకులు పర్యటించారు.కార్యక్రమంలో వరిణి సర్పంచ్ రావిళ్ల మల్లికార్జున, ఎంపీటీసీ వెందేటి భక్తవత్సలు, రామిరెడ్డి విజయ భాను రెడ్డి ,బెజవాడ వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజేతకు కప్ అందజేస్తున్న దృశ్యం

అదానీ వరల్డ్ స్కూల్‌లో ముగిసిన అథ్లెటిక్స్ పోటీలు

ప్రజాశక్తి-ముత్తుకూరు

కష్ణపట్నం అదాని స్కూల్‌లో 2023-24 సంవత్సరం కి గాను సిబిఎస్ఇ క్లస్టర్స్ -7 అథ్లెటిక్స్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈనెల 26వ తేదీన మొదలైన ఈ పోటీలు 29వ తారీఖు వరకు నిర్వహించడం జరిగింది. సోమవారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదానీ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ సిరియాల విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రలలోని సుమారు 79 పాఠశాలల నుంచి 800 మందికి పైగా విద్యార్థులు వారి కోచ్‌లతో పాల్గొన్నారనీ తెలియజేశారు. ఈ అథ్లెటిక్స్‌లో భాగంగా విజేతలకు వారికి బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందచేయడం జరిగింది. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డుపై చెత్త వేసిన దృశ్యం

అధ్వానంగా పారిశుధ్యం..!

రోగాల బారిన ప్రజలు

నిద్రావస్థలో అధికారులు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే అంటురోగాలు దూరం అవుతాయి అన్న విషయం అందరికీ తెలుసు. నెల్లూరు రామచంద్రాపురం అందుకు విరుద్ధంగా ఉంది. రోడ్లపైనే చెత్తాచెదారంతోపాటు వ్యర్థపదార్థాలు వేయడంతో పాటు ఎక్కువ రోజులు ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో స్థానిక ప్రజలతో పాటు పాదచారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దోమల వ్యాప్తితో పాటు అంటు రోగాలు ప్రబలుతున్నాయి. దీంతో ప్రజలు భయపడుతున్నారు. వ్యర్థ పదార్థాలు తొలగించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా సిబ్బంది ఈ చెత్త తొలగించేందుకు మేము కాదు మరొకరు వస్తారని ఇలా ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.